


EVENING EDITION
నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
4 PM
www.suryaa.com
గురువారం
27-02-2025
పేజీలు: 02



## వారికీ రేషన్ కట్

అర్హులకు కొత్త రేషన్ కార్డులను పంపిణీ చేసేందుకు సిద్ధమైన రాష్ట్ర ప్రభుత్వం.. అదే సమయంలో అనర్హులను 'రేషన్' జాబితా నుంచి తప్పించాలని భావిస్తున్నది. దీనికి సంబంధించి లిస్ట్ తయారీ ఇప్పటికే పూర్తయినట్లు తెలిసింది. రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 1.30 లక్షల కార్డులను అనర్హులు కలిగి ఉన్నారని గతంలో ఫిర్యాదులు వచ్చాయి. వాటిని పౌరసరఫరాల శాఖ అధికారులు పరిశీలించినట్లు తెలిసింది. పెద్ద భవంతులు, కార్లు, షాపింగ్ దుకాణాలు, పది ఎకరాలకుపైన భూమి ఉన్న వారికి రేషన్ కార్డులు కట్ చేయాలని ప్రతిపాదించినట్లు సమాచారం. అంతే కాకుండా గత పదేళ్లుగా కొత్త కార్డుల జారీ, సభ్యుల తొలగింపు వంటి చర్యలు చేపట్టలేదు. కొత్త కార్డులు జారీ చేసే సమయంలో మృతి చెందిన సభ్యుల పేర్లు కూడా రేషన్ కార్డుల్లో నుంచి తొలగించడానికి పౌర సరఫరాల అధికారులు సిద్ధమయ్యారు. ఇప్పటికే 4.50 లక్షల మందికి సంబంధించి డెత్ సర్టిఫికెట్లు అందినట్లు చెప్పారు. కొత్తగా వచ్చే డిజిటల్ కార్డుల్లో వారి పేర్లు తొలగిస్తామని పేర్కొన్నారు. కాగా, మార్చి ఒకటో తేదీన లక్ష మందికి కార్డులు పంపిణీ చేసేందుకు ప్రభుత్వం ఏర్పాటు పూర్తి చేసింది. మరో వారంలో ఎన్నికల కోడ్ ముగుస్తుండడంతో అన్ని జిల్లాల్లో కార్డులు అందజేయనున్నట్లు తెలిసింది.



### మార్చి 1 నుండి
## 10 కొత్త రైళ్లు

ప్రయాణానికి భారత రైల్వే ఒక పెద్ద ప్రకటన చేసింది. మార్చి 1, 2025 నుండి 10 కొత్త రైళ్లు ప్రారంభించబడుతున్నాయి, ఇది ప్రయాణాన్ని మరింత సులభతరం చేస్తుంది మరియు సౌకర్య వంతంగా చేస్తుంది. ఈ రైళ్లు దేశంలోని వివిధ ప్రాంతాలను అనుసంధానించి, ప్రయాణీకులకు వేగవంతమైన, సౌకర్యవం తమైన మరియు ఆర్థిక ప్రయాణ అనుభవాన్ని అందిస్తాయి. ప్రత్యేకత ఏమిటంటే ఈరోజు నుండి రైలు టికెట్ బుకింగ్ ప్రారంభమైంది.ఈ కొత్త రైళ్ల రూట్లు, ఫ్రీక్వెన్సీ, టికెట్ బుకింగ్ ప్రక్రియ మరియు ఇతర ముఖ్యమైన సమాచారాన్ని ఈ వ్యాసంలో మీకు అందిస్తాము.ప్రయాణీకుల సౌకర్యాన్ని దృష్టిలో ఉంచుకుని భారతీయ రైల్వే కొత్త రైళ్లను ప్రారంభించింది, వీటిలో కొన్ని రైళ్లలో రిజర్వేషన్ సౌకర్యం ఉంటుంది, మరికొన్ని రైళ్లలో రిజర్వేషన్ సౌకర్యం ఉంటుంది. రైల్వే నెట్‌వర్క్‌ను బలోపేతం చేయడం మరియు ప్రయాణీకులను జోడించడం ఈ చర్య లక్ష్యం.



### గుంటూరులో
## ఓటు వేసిన వేమూరు ఎమ్మెల్యే

ఉమ్మడి కృష్ణా - గుంటూరు పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా గుంటూరు పట్టణంలోని లూర్దు హైస్కూల్ లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రం వద్ద గురువారం వేమూరు ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు ఓటు హక్కు వినియోగించుకున్నారు. హై స్కూల్ కు కుటుంబ సమేతంగా చేరుకున్న ఆయన ఓటు వేసిన అనంతరం మీడియాతో మాట్లాడారు. ప్రజాస్వామ్య పరిరక్షణకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.



### సాక్ష్యం చెప్పేందుకు
## వయసుతో పని లేదు

చిన్న పిల్లలు చెప్పే సాక్ష్యం చెల్లందంటూ మధ్య ప్రదేశ్ హైకోర్టు ఇచ్చిన ఓ తీర్పును సుప్రీం కోర్టు తోసిపుచ్చింది. తన తల్లిని తండ్రే చంపాండటూ ఓ ఏడేళ్ల బాలిక సాక్ష్యం చెప్పగా.. దాన్ని పరిగణలోకి తీసుకుని సదరు నిందితుడికి జీవితఖైదు శిక్షను విధించింది. అలాగే అందరి సాక్ష్యుల్లాగే పిల్లల వాంగ్మూలాన్ని కూడా తీసుకోవాలని సూచించింది. పిల్లలు చెప్పారన్న ఒక్క కారణంతో దాన్ని పక్కన పెట్టడం సరికాదని వివరించింది. అయినా సాక్ష్యం చెప్పే వారికి నిర్దిష్ట వయసు నిర్దేశించి లేదని స్పష్టం చేసింది. ఆపూర్తి వివరాలు మీకోసం.

బాలిక సాక్ష్యాన్ని పక్కన పెట్టేసిన హైకోర్టు..

మధ్య ప్రదేశ్‌కు చెందిన ఓ వ్యక్తి.. ఇంట్లో ఉన్న భార్యను హత్య చేశాడు. అయితే ఆ సమయంలో అక్కడే ఉన్న వారి కూతురు తండ్రి తల్లిని చంపడాన్ని కళ్లారా చూసింది. అయితే విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి రాగా.. అక్కడే ఉన్న బాలిక అసలు విషయం చెప్పింది. తన నాన్నే.. అమ్మను చంపాడంటూ వివరించింది. ఈ కేసు కోర్టుకు కూడా వెళ్లగా బాలిక ఇదే విషయాన్ని వివరించింది. కానీ హైకోర్టు మాత్రం దీన్ని తీసిపుచ్చింది. బాలిక వయసు తక్కువగా ఉందని.. ఆమె నిజం చెబుతుందో లేదో కూడా తెలియదని పేర్కొంది.

పరిగణలోకి తీసుకుని జీవితఖైదు విధించిన సుప్రీంకోర్టు

ఈక్రమంలోనే పోలీసులు సుప్రీం కోర్టును ఆశ్రయించారు. విచారణ జరిపిన అత్యున్నత న్యాయస్థానం చిన్న పిల్లలు చెప్పిన సాక్ష్యం కూడా చెల్లుతుందని వివరించింది. బాలిక వయసు తక్కువగా ఉందనే ఒకే ఒక్క కారణం వల్ల దీన్ని పరరిగణలోకి తీసుకోకపోవడం సరికాదని చెప్పింది. మధ్య ప్రదేశ్ హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వును న్యాయమూర్తులు జె.బి పార్థివాలా, మనోజ్ మిశ్రాలతో కూడిన ధర్మాసనం తోసిపుచ్చింది. ఎవిడెన్స్ చట్టం.. సాక్షులకు ఎలాంటి కనీస వయసును నిర్దేశించలేదని వెల్లడించింది. చిన్న పిల్ల సాక్ష్యాన్ని పూర్తిగా తిరస్కరించలేమని పేర్కొంది. పిల్లల వాంగ్మూలంలో చిన్న చిన్న మార్పులు ఉన్నా, స్వల్ప తేడాలు ఉన్నా పూర్తిగా తిరస్కరించకూడదని హైకోర్టుకు సూచిచింది. బదులుగా దీన్ని జాగ్రత్తగా మూల్యాంకనం చేయాలని వెల్లడించింది. బాలిక సాక్ష్యాన్ని అభినందిస్తూనే.. పిల్లలు నిజం చెబుతున్నారా, ఎవరైనా ప్రోత్సహిస్తేనే వారిలా మాట్లాడుతున్నారా అనేదాన్ని కూడా కోర్టులు అంచనా వేయాలని చెప్పకొచ్చింది.

అంతేకాకుండా బాలలతో సాక్ష్యం చెప్పిస్తుంటే.. దాని ధ్రువీకరణ విషయంలో పోలీసులు జాగ్రత్తగా ఉండాలని తెలిపింది. ఒకవేళ నిందితుల నుంచి సాక్షులపై ఎలాంటి ఆరోపణలు లేకపోతే వారి వాంగ్మూలాన్ని తీసుకోవచ్చని తేల్చి చెప్పింది.



### రాష్ట్రంలో మొదలైన
## ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్

తెలంగాణలోని ఉమ్మడి ఏడు జిల్లాల పరిధిలో జరిగే ఉపాధ్యాయ, పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానాలకు గురువారం పోలింగ్ జరుగుతోంది. ఉదయం 8 గంటలకు ప్రారంభమైన పోలింగ్ సాయంత్రం 4 గంటల వరకు కొనసాగనుంది. కాగా, రాష్ట్రంలో రెండు ఉపాధ్యాయ ఎమ్మెల్సీ, ఒక పట్టభద్రుల ఎమ్మెల్సీ నియోజకవర్గాలకు గురువారం పోలింగ్ జరగనుంది. ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ నిర్వహించనున్నారు. మూడు నియోజకవర్గాలలో మొత్తం 75 మంది అభ్యర్థులు బరిలో ఉన్నారు. కరీంనగర్-మెదక్-నిజామాబాద్-అదిలాబాద్‌లో పట్టభద్రుల నియోజకవర్గంలో 3,55,159 ఓటర్లు ఉండగా 56 అభ్యర్థులు బరిలో ఉన్నారు. టీచర్స్ ఎమ్మెల్సీ స్థానం కోసం 27,088 మంది ఉపాధ్యాయులు ఓట్లు నమోదు చేసుకోగా 15 మంది అభ్యర్థులు పోటీ చేస్తున్నారు. ఆ నాలుగు జిల్లాల పరిధిలో అధికారులు 773 పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు చేశారు. వరంగల్-నల్లగొండ-ఖమ్మం ఉపాధ్యాయ స్థానానికి కూడా ఇవాళ పోలింగ్ జరగనుంది. ఇక్కడ 25,797 మంది ఉపాధ్యాయులు ఓటర్లుగా నమోదు చేసుకున్నారు. ఈ స్థానం నుంచి 19మంది అభ్యర్థులు బరిలో ఉన్నారు. అధికారులు 200 పోలింగ్ స్టేషన్లు ఏర్పాట్లు చేశారు. మొత్తం ఉమ్మడి ఏడు జిల్లాల పరిధిలో జరిగే ఎన్నికల పోలింగ్ కోసం ఆయా జిల్లాల కలెక్టర్లు ఏర్పాట్లను పరిశీలించారు. బుధవారం సాయంత్రమే ఆయా జిల్లా కేంద్రాల్లోని డిస్ట్రిబ్యూషన్ సెంటర్ల నుంచి పోలింగ్ సిబ్బంది సామగ్రితో కలిసి పోలింగ్ కేంద్రాలకు చేరుకున్నారు.






## అమెరికా పౌరసత్వం @50 లక్షల డాలర్లు

సంపన్న వలసదారులకు ట్రంప్ గోల్డ్ కార్డ్ ఆఫర్ సంపన్నులైన వలసదారులు అమెరికా పౌరసత్వం పొందేందుకు గానూ అమెరికా అధ్యక్షుడు ట్రంప్ కొత్త ఆఫర్ ప్రకటించారు. 50 లక్షల డాలర్లుతో గోల్డ్ కార్డు కొంటే పౌరసత్వం లభిస్తుందని చెప్పారు. గ్రీన్ కార్డ్ నివాస హోదాను ఇవ్వడంతోపాటు విదేశీయులకు అమెరికా పౌరసత్వానికి ఈ గోల్డ్ కార్డులు బాట వేస్తాయని చెబుతున్నారు. 10 లక్షల కార్డులు అమ్ముడవుతాయని భావిస్తున్నట్లు చెప్పారు. ఈ చొరవ తీసుకోవడం వల్ల జాతీయ రుణాలను త్వరగా తీర్చివేయగలుగుతామని ట్రంప్ వ్యాఖ్యానించారు. ఇబి-5 ఇమ్మిగ్రెంట్ ఇన్వెస్టర్ వీసా కార్యక్రమం స్థానంలో ఈ గోల్డ్ కార్డులను ప్రవేశపెట్టనున్నట్లు ట్రంప్ విలేకర్లతో చెప్పారు. అమెరికా ఉద్యోగాలను సంరక్షించే లేదా సృష్టించేంత పెద్ద మొత్తంలో డబ్బు సంపాదించే విదేశీ పెట్టుబడిదారులు ఈ గోల్డ్ కార్డులతో శాశ్వత నివాసులుగా మారడానికి అనుమతించబడుతుంది. అమెరికా వ్యాపారాల్లో పెట్టుబడులు పెడతామనే హామీలతో విదేశీయులకు గ్రీన్ కార్డులను ఇబి-5 ప్రోగ్రామ్ కింద ఇప్పటివరకు మంజూరు చేస్తూ వచ్చారు. సంపన్నులు ఈ కార్డును కొనుగోలు చేసి తమ దేశంలోకి ప్రవేశించవచ్చని చెప్పారు. రెండు వారాల్లో ఈ పథకం అమల్లోకి రానుంది. అప్పుడు మొత్తం వివరాలు తెలుస్తాయని ట్రంప్ చెప్పారు. రష్యన్లు ఈ పథకానికి అర్హులా అని ఒక విలేకరి ప్రశ్నించగా, అర్హులేనని చెబుతూ రష్యన్ సంపన్నుల్లో కొందరు చాలా మంచివారని వ్యాఖ్యానించారు.

### కూలీలో
## బుట్టబొమ్మ

కోలీవుడ్ సినిమా నుంచి భారీ హైప్ లో ఉన్న అవైటెడ్ చిత్రాల్లో సూపర్ స్టార్ రజినీకాంత్ అలాగే దర్శకుడు లోకేష్ కనగరాజ్ కలయికలో వస్తున్న చిత్రం "కూలీ" కూడా ఒకటి. ఎన్నో అంచనాలు నడుమ తెరకెక్కిస్తున్న ఈ చిత్రంలో పాన్ ఇండియా లెవెల్లో స్టార్ తారాగణం అయితే ఉన్నారు. ఇక ఈ చిత్రం నుంచి ఆ మధ్య అంతా చాలా మందిని అనౌన్స్ చేసిన మేకర్స్ లేటెస్ట్ గా ఓ ప్రీ లుక్ పోస్టర్ తో ఓ స్టార్ హీరోయిన్ ఉన్నట్టుగా కూడా టీజ్ చేశారు. అయితే ఆమె బుట్టబొమ్మ పూజా హెగ్డే అనే చాలా మంది భావించారు. మరి ఇపుడు మేకర్స్ అవును మీ గెస్ నిజమే అంటూ పూజా హెగ్డే కూడా కూలీ సినిమాలో ఉన్నట్టుగా ఇపుడు కొత్త పోస్టర్ తో అనౌన్స్ చేశారు. మరి పూజా హెగ్డే ఈ చిత్రంలో కీలక పాత్ర చేస్తుందా లేక స్పెషల్ సాంగ్ చేస్తుందా అనేది తెలియాల్సి ఉంది. ఇక ఈ చిత్రానికి అనిరుద్ సంగీతం అందిస్తుండగా సన్ పిక్చర్స్ వారు నిర్మాణం వహిస్తున్నారు.



నేటి దినపత్రిక సూర్య
www.suryaa.com
EVENING EDITION 4PM

# బాలికపై అత్యాచారం కేసు....
# వైద్య నివేదికలో షాకింగ్ సమాచారం



పూణేలోని స్వర్గేట్ డిపోలో 26 ఏళ్ల మహిళపై ఒక పేరుమోసిన నేరస్థుడు అత్యాచారం చేసిన దిగ్భ్రాంతికరమైన సంఘటన మంగళవారం (ఫిబ్రవరి 26) ఉదయం 5:30 గంటల ప్రాంతంలో జరిగింది.బాధితురాలు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో ఈ విషయం వెలుగులోకి వచ్చింది.నిందితుడు రేపిస్ట్ పేరు దత్తాత్రయ గడే (36 సంవత్సరాలు). బాధితురాలు పూణేలో నర్సుగా పనిచేస్తున్నది. ఆమె తన గ్రామమైన ఫల్టాన్‌కు వెళుతుండగా, స్వర్గేట్ ST డిపో వద్ద ఆపి ఉంచిన శివషాహి బస్సు లోపల అపరాధి ఆమెపై అత్యాచారం చేశాడు. ఇప్పుడు ఈ బాధితురాలి వైద్య పరీక్షల నివేదిక బయటకు వచ్చింది, దీనిలో దోషి దత్తాత్రయ గడే బాధితురాలిపై ఒకసారి కాదు రెండుసార్లు అత్యాచారం చేశాడని వెల్లడైంది.అందిన సమాచారం ప్రకారం, బాధితురాలు తన గ్రామమైన ఫల్టాన్‌కు వెళుతుండగా, నిందితులు స్వర్గేట్ బస్ డిపో వద్ద ఆమెపై దాడి చేశారు. దీని తరువాత, బాధితుడు మంగళవారం పోలీసులకు ఫిర్యాదు చేశాడు, తరువాత దర్యాప్తు ప్రారంభించబడింది. ఫిర్యాదు నమోదైన తర్వాత, ఎనిమిది పోలీసు బృందాలు దత్తాత్రయ గాడే కోసం వెతుకుతున్నాయి.ఇంతలో, 26 ఏళ్ల బాధితురాలికి వైద్య పరీక్షలు నిర్వహించారు. వైద్య నివేదిక ప్రకారం, ఆమె లైంగిక వేధింపులకు గురైనట్లు నిర్ధారించబడింది. బాధితురాలి వైద్య నివేదికను ససూన్ ఆసుపత్రి బుధవారం (ఫిబ్రవరి 26) సాయంత్రం పోలీసులకు సమర్పించింది, నిందితుడు ఆమెపై ఒకసారి కాదు, రెండుసార్లు అత్యాచారం చేశాడని అందులో వెల్లడైంది.ఈ సంఘటన వెలుగులోకి వచ్చిన తర్వాత, స్వార్గేట్ ST డిపోలో భద్రతా ఏర్పాట్లు నామమాత్రంగానే ఉన్నాయని స్పష్టమైంది. ఈ కేసులో, స్వార్గేట్‌కు చెందిన 23 మంది సెక్యూరిటీ గార్డులను సస్పెండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా ఈ విషయాన్ని తీవ్రంగా పరిగణించి పోలీసులకు అవసరమైన సూచనలు చేసింది. అయితే, గత కొన్ని నెలలుగా, పూణేలో కోయిటా గ్యాంగ్ చేసిన హత్యలు, పోరాటాలు, ఉగ్రవాదం మరియు ఇప్పుడు అత్యాచారాలు వరుసగా జరుగుతున్నాయి, నగర భద్రతా వ్యవస్థ గురించి మళ్ళీ ప్రశ్నలు తలెత్తుతున్నాయి. స్వార్గేట్ అత్యాచారం కేసుకు సంబంధించి పౌరులలో తీవ్ర ఆగ్రహం ఉంది.




## ఇంట్రెస్టింగ్ పోస్టర్‌తో
## కుబేర రిలీజ్ డేట్ వచ్చేసింది

మన టాలీవుడ్ మ్యాజికల్ దర్శకుడు శేఖర్ కమ్ముల తెరకెక్కిస్తున్న లేటెస్ట్ అవైటెడ్ సినిమానే “కుబేర”. టాలెంటెడ్ హీరో ధనుష్ హీరోగా రష్మిక మందన్నా ఫీమేల్ లీడ్ లో అక్కినేని నాగార్జున ఒక సాలిడ్ పాత్రలో నటిస్తున్న ఈ చిత్రం ఇప్పుడు వచ్చిన అప్డేట్స్ తో మంచి బజ్ ని అందుకుంది. అయితే ఈ చిత్రం రిలీజ్ ఎప్పుడెప్పుడా అని ఎదురు చూస్తున్న అభిమానులకి మేకర్స్ ఇపుడు ఫైనల్ గా ఒక అఫీషియల్ డేట్ ని అయితే ఇచ్చేసారు. దీనితో ఇది వరకు చెప్పినట్టుగానే కుబేర చిత్రం ఈ జూన్ 20న రిలీజ్ చేస్తున్నట్టుగా ఒక ఇంట్రెస్టింగ్ పోస్టర్ తో మేకర్స్ రివీల్ చేశారు. మరి ఇందులో నాగార్జున, ధనుష్ లు ఎదురెదురుగా చూసుకుంటుండగా వారి చుట్టూ నగరం, బస్తీ ఇల్లు కనిపిస్తున్నాయి. ఇక మధ్యలో బాలీవుడ్ నటుడు జిమ్ షర్బ్ కనిపిస్తున్నారు. ఇలా మొత్తానికి అయితే మేకర్స్ ఫైనల్ గా అవైటెడ్ డేట్ ని రివీల్ చేశారు. ఇక ఈ చిత్రానికి దేవిశ్రీ ప్రసాద్ సంగీతం అందిస్తుండగా శ్రీ వెంకటేశ్వర సినిమాస్ ఎల్ ఎల్ పి వారు, ఆసియన్ సునైల్ లు నిర్మాణం వహిస్తుండగా పాన్ ఇండియా భాషల్లో ఈ చిత్రం రిలీజ్ కి రాబోతుంది.

## ఓటీటీలో సెన్సేషనల్ రెస్పాన్స్‌తో
## డాకు మహారాజ్





నందమూరి నటసింహం బాలకృష్ణ హీరోగా ప్రగ్యా జైస్వాల్ అలాగే ఊర్వశి రౌటేలా ఫీమేల్ లీడ్ లో దర్శకుడు కొల్లి బాబీ తెరకెక్కించిన సాలిడ్ హిట్ చిత్రం “డాకు మహారాజ్” కోసం అందరికీ తెలిసిందే. మరి ఎన్నో అంచనాలు నడుమ వచ్చిన ఈ చిత్రం సంక్రాంతి బరిలో సాలిడ్ వసూళ్లు అందుకొని అదరగొట్టింది. ఇలా దిగ్గజ స్ట్రీమింగ్ యాప్ నెట్ ఫ్లిక్స్ లో రిలీజ్ కి వచ్చిన ఈ చిత్రం ఇక్కడ కూడా అదరగొట్టింది. ఒక్క ఇండియా లోనే కాకుండా పాశ్చాత్య దేశాల్లో కూడా డాకు మహారాజ్ భారీ రెస్పాన్స్ ని సొంతం చేసుకుంది. ఇలా లేటెస్ట్ గా మొదటి వారంలోనే నెట్ ఫ్లిక్స్ లో 2 మిలియన్ కి పైగా వ్యూస్ ని నెట్ ఫ్లిక్స్ లో అందుకోవడమే కాకుండా ఇప్పటికీ ఇండియా వైడ్ గా నెంబర్ 1 స్థానంలో ట్రెండ్ అవుతుంది. దీనితో చిత్ర నిర్మాణ సంస్థ కూడా డాకు మహారాజ్ ఓటీటీ రెస్పాన్స్ తో ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఇక ఈ చిత్రానికి థమన్ సంగీతం అందించగా సితార ఎంటర్టైన్మెంట్స్, ఫార్చూన్ ఫోర్ సినిమాస్ వారు నిర్మాణం వహించారు.

## విడాకులపై ఆది పినిశెట్టి కామెంట్స్



వైవిధ్యమైన సినిమాల్లో నటిస్తూ తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నాడు హీరో ఆది పినిశెట్టి. తెలుగుతో పాటు తమిళ్ లోనూ ఆది చేసే సినిమాలకు మంచి బజ్ క్రియేట్ అవుతుంది. ఇక ఆయన నటించిన లేటెస్ట్ మూవీ ‘శబ్దం’ ఫిబ్రవరి 28న థియేటర్లలో రిలీజ్ కానుంది. ఈ సందర్భంగా ఆయన పలు ఇంటర్వ్యూల్లో మాట్లాడారు. ఈ క్రమంలో తనకు తన భార్య నిక్కీ గల్రానీకి విడాకుల గురించిన వార్తలపై ఆది స్పందించాడు. కోలీవుడ్‌లో పలువురు స్టార్ కపుల్ మధ్య విడాకుల వ్యవహారం చోటు చేసుకోవడంతో సోషల్ మీడియాలో స్టార్స్ మధ్య విడాకుల విషయంపై అనేక వార్తలు వస్తున్నాయని.. అయితే, తను తన భార్య నిక్కీ కూడా విడాకులు తీసుకుంటున్నామని సోషల్ మీడియాలో వార్తలు వచ్చాయని.. అవి చూసి చాలా బాధ పడ్డామని ఆది తెలిపాడు. తన భార్య నిక్కీని తాను ఎంతగానో ప్రేమించానని.. తమ కుటుంబ సభ్యులను ఒప్పించి మరీ పెళ్లి చేసుకుని సంతోషంగా జీవిస్తున్నామని ఆయన తెలిపారు. కానీ, యూట్యూబ్‌లో ఇలాంటి ఫేక్ వార్తలు చూసి తాము బాధపడ్డా, ఆయా ఛానల్స్ గురించి తెలుసుకుని వాటిని పట్టించుకోవడం వృథా అని వదిలేశామని ఆది తెలిపారు.


## ఐటమ్ సాంగ్స్ పాడేటప్పుడు ఇబ్బంది పడ్డా: శ్రేయ ఘోషల్



సింగర్ శ్రేయ ఘోషల్ గురించి పెద్దగా పరిచయం అక్కర్లేదు. తన మధురమైన గొంతుతో వందల పాటలు పాడి సినీ ప్రేక్షకుల మన్ననలు అందుకున్నారు. తెలుగు, తమిళం, హిందీ, కన్నడ భాషల్లో ఇప్పటికే కొన్ని వందల పాటలు పాడారు. అయితే తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న శ్రేయ.. కొన్ని ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. "చికినీ చమేలీ' లాంటి స్పెషల్ సాంగ్స్‌ను పాడాను. అయితే రొమాన్స్‌కు, అసభ్యతకు మధ్య ఒక సెన్సిటివ్ లైన్ ఉంటుంది. అది నాకు బాగా తెలుసు. కానీ ఆయా పాటల్లోని సారాంశం తెలియనప్పటికీ కొంతమంది పిల్లలు వాటిని పాడటం చూసిన తర్వాత, ఇటువంటి సాంగ్స్ సెలక్షన్‌లో నేను ఎంతో ఆలోచించి నిర్ణయం తీసుకుంటున్నాను. పిల్లలు కూడా ఇది ఓ సరదా పాట అని అనుకుంటున్నారు. డ్యాన్స్‌లు కూడా చేస్తున్నారు. కొన్నిసార్లు వారు నన్ను కలిసి మీ పాటలు మాకెంతో ఇష్టం. మీ ముందు ఒక పాట పాడాలని ఉంది" అంటూ అటువంటివాటినే పాడుతున్నారు. అలా నేను ఎన్నో సార్లు ఇబ్బందిపడ్డాను. ఐదేళ్ల వయసు గల ఒక చిన్నారి ఓ నన్ను కలిసి 'చికినీ చమేలీ' పాట పాడింది. ఆ వయసులో ఆ చిన్నారి అటువంటి పాటలు పాడటం అస్సలు ఏమాత్రం మంచిగా అనిపించలేదు. ఇటువంటి సంఘటనలు ఎదురైన తర్వాత నుంచే నేను పాటలను ఎంపిక విషయంలో కాస్త జాగ్రత్త వహించాలని అర్థమైంది" అని శ్రేయా ఘోషల్ తెలిపారు.ఇదిలా ఉండగా, శ్రేయా త్వరలో చెన్నైలో సందడి చేయనుంది. మార్చి 1వ తేదీన అక్కడ ఓ కాన్సర్ట్‌లో ఆమె పాల్గొననుంది. ఇక కోయంబత్తూర్‌లో మార్చి 15న ఆమె కాన్సర్ట్ జరగనుంది. ఈ రెండింటి కోసం మ్యూజిక్ లవర్స్ అలాగే శ్రేయా ఫ్యాన్స్ ఎంతగానో ఎదురుచూస్తున్నారని సోషల్ మీడియాలో పోస్ట్‌లు పెడుతున్నారు.

## శాన్వి శ్రీవాస్తవ హాట్ లుక్స్

హీరోయిన్ గా రాణించాలి. మంచి ఫేమ్ తెచ్చుకోవాలి.. స్టార్ హీరోల సినిమాల్లో నటించాలి అని చాలా మంది ఎన్నో ఆశలతో ఇండస్ట్రీలోకి అడుగుపెడుతుంటారు. అయితే అందరికి అదృష్టం కలిసి రాక కనుమరుగైన హీరోయిన్ చాలా మంది ఉన్నారు. అందం అభినయం ఉన్న కూడా చాలా మంది హీరోయిన్స్ అవకాశాలు లేక సినిమాలకు దూరంగా ఉంటున్నారు. కొంతమంది సినిమాలు మానేసి బిజినెస్ లోకి అడుగుపెడుతున్నారు. మరికొంతమంది మాత్రం పెళ్లి చేసుకొని సినిమాలకు దూరం అవుతున్నారు. అయితే ఓ యంగ్ హీరోయిన్ మాత్రం అదృష్టం కలిసి రాక అవకాశాల కోసం వేయికళ్లతో ఎదురుచూస్తుంది. ఈ బ్యూటీ చేసింది తెలుగులో నాలుగు సినిమాలే.. తొలి సినిమాతోనే మంచి విజయాన్ని అందుకుంది. ఆతర్వాత వరుసగా సినిమాలు చేసింది. కొన్ని సినిమాల్లో తన అందంతో ప్రేక్షకులను కవ్వించింది. కానీ చేసిన సినిమాల్లో మొదటి సినిమా తప్ప మిగిలినవి అన్ని ఫ్లాప్ అయ్యాయి.



## తెలుగులోకి
## ఛావా




ఛత్రపతి శివాజీ తనయుడు శంభాజీ వీరోచిత గాథతో రూపొందించిన ‘ఛావా’ చిత్రానికి దేశవ్యాప్తంగా ఆదరణ లభిస్తున్నది. ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద 400కోట్లకుపైగా వసూళ్లతో దూసుకుపోతున్నది. శంభాజీ మహారాజ్‌గా విక్కీ కౌశల్ నటనకు సర్వత్రా ప్రశంసలు దక్కుతున్నాయి. ఈ నేపథ్యంలో తెలుగు డబ్బింగ్ వెర్షన్ గీతా ఆర్ట్స్ డిస్ట్రిబ్యూషన్ సంస్థ ద్వారా మార్చి 7న విడుదలకానుంది. ఓ పోరాటయోధుడి కథ తెలుగు ప్రేక్షకులకు మరింత చేరువయ్యేలా ఈ సినిమాను డబ్బింగ్ చేసి విడుదల చేస్తున్నామని, భారీ స్థాయిలో రిలీజ్ ఉంటుందని గీతా ఆర్ట్స్ డిస్ట్రిబ్యూషన్ సంస్థ తెలిపింది. విక్కీ కౌశల్, రష్మిక మందన్న, అక్షయ్ ఖన్నా, డయానా పెంటీ, అశుతోష్ రాణా తదితరులు ముఖ్యపాత్రల్ని పోషించారు. లక్ష్మణ్ ఊటేకర్ దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని దినేష్ విజన్ నిర్మించారు.

## రేషన్ గోధుమల వల్ల బట్టతల..
## మహారాష్ట్రలో వింత వ్యాధిపై నివేదిక



మహారాష్ట్రలోని బుల్ఢానాలో నిరుడు డిసెంబర్‌లో ఓ వింత వ్యాధి వ్యాపించి అకస్మాత్తుగా ప్రజల్లో జుట్టు రాలడం మొదలై పిల్లలు, పెద్దలు స్త్రీలలో చూస్తుండగానే బట్టతల ఏర్పడింది. రెండు నెలల్లోనే 18 గ్రామాల్లో 279 మందికి జుట్టు ఊడిపోయింది. ఈ కేసుకు సంబంధించిన వైద్య నివేదిక మంగళవారం వెలువడింది. ప్రాథమిక నివేదికల ప్రకారం, పంజాబ్, హర్యానాల నుంచి వచ్చిన గోధుమలే ప్రజల జుట్టు రాలడానికి కారణమని తెలిసింది. ఈ గోధుమలలో సెలీనియం అధికంగా ఉన్నట్లు గుర్తించారు. ఇకడి ప్రజలు వాడిన గోధుమలు పంజాబ్, హర్యానా నుంచి వచ్చాయని, ఇవి మహారాష్ట్రలోని రేషన్ దుకాణాల ద్వారా పంపిణీ అయ్యాయని తేలింది. మహారాష్ట్రలో స్థానికంగా పండించిన గోధుమల కంటే పంజాబ్,హర్యానా గోధుమలలో 600 రెట్లు ఎకువ సెలీనియం ఉందని పరిశోధనలో తేలిందని నివేదిక పేర్కొంది.